క్లుప్తంగా

ఘనంగా దత్త జయంతి



స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దముడియం : మండలంలోని పెద్దపసుపుల, జంగాలపల్లె గ్రామాల్లో దత్తాత్రేయస్వామి వారి ఆలయాల్లో మంగళవారం దత్తాత్రేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. వేకువజామున స్వామివారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు.

పథకాలతో నిరుపేదలకు లబ్ధి

లింగాల : కేంద్ర ప్రభుత్వ పథకాలతో నిరుపేదలకు లబ్ధి చేకూరుతోందని వికసిత భారత్ సంకల్ప యాత్ర కో ఆర్డినేటర్ శ్రీరాములు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కర్ణ పాపాయపల్లె, పెద్దకుడాల గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్రలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేశ్వర రెడ్డి, మండలస్థాయి, గ్రామస్థాయి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

కమలాపురం : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా కమలాపురం ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద చేస్తున్న రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం వారు పల్లెం, చెంచాలు కొడుతూ తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గాయత్రీ మహా యజ్ఞం



గాయత్రీ యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

వల్లూరు : పుష్పగిరి రోడ్డులో వున్న శ్రీ గాయత్రీ తపో భూమి ఆశ్రమంలో మంగళవారం 24 కుండీల గాయత్రీ మహా యజ్ఞాన్ని నిర్వహించారు. శ్రీ వేద మాత గాయత్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హరిద్వార్ బృందం గాయత్రీ యజ్ఞాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించింది. భక్తుల చేతుల మీదుగా హోమ ద్రవ్యాలను సమర్పించి క్రతువు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను అందచేశారు. మధ్యాహ్నం అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం

ఎర్రగుంట్ల : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించినట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సీపీఐ పోరాటాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భవానిశంకర్, సహాయ కార్యదర్శి శరత్, నియోజక వర్గ సహాయ కార్యదర్శి నారాయణ, ఏఐటీయూసీ నాయకులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్ల తొలగింపు



కంపచెట్లను తొలగిస్తున్న దృశ్యం

చెన్నూరు : నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న పొలాలకు వెళ్లే దారులు, గ్రామాలలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను, పిచ్చి మొక్కలను జేసీబీ, డోజర్లతో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తన సొంత నిధులతో తొలగించారని మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు కిషోర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు స్థానిక ఎంపీపీ కార్యాలయంలో స్థానిక నాయకులు, రైతులతో కలిసి మండలంలో జరుగుతున్న పనులను పరిశీలించి మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్యటించినప్పుడు వివిధ గ్రామాల ప్రజలు వారి సమస్యలను తెలుపుకున్నారు. అందులోభాగంగా ఈపనులను ఆయన తన సొంత నిధులతో పూర్తి చేయించారు. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ లక్ష్యం

- ప్రభుత్వంతో పాటు సొంత నిధులతో ప్రోత్సాహకాలు
- ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కమలాపురంలో క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



జమ్మలమడుగులో బౌలింగ్ వేసి క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కమలాపురం : క్రీడలతో శారీరక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని, ప్రశాంతతను పొందవచ్చని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలతో పాటు చదిపిరాళ్లలో జరిగిన ఆడుదాం..ఆంధ్ర పోటీలను ఆయన బ్యాటింగ్ ఆడి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి ఇరుజట్లకు బ్యాటింగ్, ఫీల్డింగ్ అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం ఇలా క్రీడా పోటీలను ఏర్పాటు చేయలేదన్నారు. క్రీడలతోనే అందరికి ఆరోగ్యం లభిస్తుందని జగనన్న ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి అంశంలో కమలాపురం నియోజకవర్గ జట్టు రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రైజ్ మనీతో పాటు తన సొంత నిధులను జోడించి విజేతలకు ప్రైజ్ మనీ అందిస్తానన్నారు. ప్రభుత్వం రూ.35వేలు, రూ.15వేలు, రూ.5వేలు ప్రైజ్ మనీ ప్రకటించిందని, అయితే తాను మరో రూ.65వేలు, రూ.35వలు, రూ.20వేలు సొంత నిధులు జోడించి రూ.1లక్ష, రూ.50వేలు, రూ.25 వేల ప్రైజ్ మనీ ఇస్తున్నట్లు ప్రకటించడంతో క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. నియోజకవర్గ, మండల స్పెషలాఫీసర్లు ఎదుభూషణ్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఏపీడీ సోశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ జ్యోతి, నగర కమిషనర్ రాముడు, ఈఓపీఆర్‌డీ శారదారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో ఆడాలి

పులివెందుల టౌన్ : ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ధ్యాన్‌చంద్ క్రీడా మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోటీలను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీకి చెందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఆడేలా కష్టపడాలన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధిస్తే ప్రైజ్ మనీతోపాటు అదనంగా లక్ష రూపాయలను మున్సిపాలిటీ తరపున బహుమతిగా అందిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని అచ్చివెల్లి గ్రామంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్రీడలను సర్పంచ్ వీరలక్ష్మిదేవి, ఎంపీడీఓ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డిలు ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, గ్రా మ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : క్రీడాకారులలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని వేంపల్లె జెడ్పీటీసీ రవి కుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు తెలిపారు. మంగళవారం మండలంలోని బక్కన్నగారిపల్లెలోని సచివాలయ ఆవరణలో ఎంపీడీఓ దివిజ సంపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా వివిధ క్రీడలలో 5857మంది క్రీడాకారులు ఆడేందుకు తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. సర్పంచ్ మల్లయ్య, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్ శ్రీను నాయక్, కో ఆప్షన్ మెంబర్ అనసయ్య, వార్డు మెంబర్ వెంకటేష్ పాల్గొన్నారు.



పులివెందులలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైఎస్ మనోహర్‌రెడ్డి



సీకేదిన్నెలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి



వల్లూరులో క్రీడా కారులను పరిచయం చేసుకుంటున్న మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి



మైలవరం : కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చేరెడ్డి సావిత్రి

వేములలో..

వేముల : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డిలు తెలిపారు. మంగళవారం మండలంలోని వేముల, వి.కొత్తపల్లె గ్రామ సచివాలయాల పరిధిలోని ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం క్రీడాకారులను పరిచ యం చేసుకుని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఎంఎస్ఓ అర్జునరావు, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచ్ గంగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న క్రీడా మైదానంలో మంగళవారం ఉదయం ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఎంపీపీ రమాదేవి ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని యువతీ యువకులు ఈ ఆటల పోటీలలో పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డీటీ త్రిభువన్‌రెడ్డి, ఎస్ఐ రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మల్లికార్జునరెడ్డి, లింగాల సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : స్థానిక వైఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ కృష్ణమూర్తిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జాఫర్, సర్పంచ్ మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ వెంకట్రాముడు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మండలంలోని బోడివారిపల్లె, ఇనగలూరు క్రికెట్ పోటీలలో బోడివారిపల్లె జట్టు విజేతగానూ, ఇనగలూరులో మరొక జట్టు రన్నర్‌గా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. బోడివారిపల్లె సర్పంచ్ గురుమోహన్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, మండల స్పెషలాఫీసర్ ఉత్తన్న, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : స్థానిక సంగమేశ్వర ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ లింగారెడ్డి వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో స్థానం సాధించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఫ్రెండ్లీగా ఆడాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ రాఘవయాదవ్, అనిమెల సర్పంచు నరేష్‌రెడ్డి, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో సైతం దాగి వున్న సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తోందని మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి అన్నారు. క్రీడల వలన ఫిట్‌నెస్‌తో బాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. మండలంలోని గంగాయపల్లె ఏపీ మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. మొదట మండల స్పెషలాఫీసర్ రవీంద్రారెడ్డి, ఎంపీడీవో జయశ్రీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈవోపీఆర్‌డీ ప్రసాద్, వల్లూరు సర్పరంచ్ శ్రీనివాసులురెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలోని క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలను జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీలు వెంకటరెడ్డి, ప్రసాద్ రెడ్డి, సర్పంచులు సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నదని మండల ప్రత్యేకాధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నందిమండలం గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఈఓపీఆర్డీ శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలలో గుర్తింపు తెచ్చి వారిని జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని పతంగే రామన్నరావు ఉన్నతపాఠశాల క్రీడాప్రాంగణంలో క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలను ఆయన, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్‌లు ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ విజయలక్ష్మీ, ఆర్డీఓ జి.శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటాలని మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. మంగళవారం మైలవరం మండలంలోని వద్దిరాల, దొమ్మరనంద్యాల గ్రామాల్లో ఆడుదాం ఆంధ్ర పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. జడ్పీటీసీ మహాలక్ష్మీ, సర్పంచ్‌లు జయశ్రీ,, వెంకటేశు, మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : మండల వ్యాప్తంగా ఉన్న 12 సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర పోటీలను అధికారులు ప్రారంభించారు. పెద్దపసుపుల గ్రామంలో మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా పోటీలపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని హైస్కూల్ మైదానంలో ఆయన పోటీలను ప్రారంభించారు. ఎంపీడీవో వెంకటరమణయ్య, సర్పంచ్ కటారు నిర్మల తదితరలు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : మండలంలోని కొండపేట జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో బయనపల్లె, బలిసింగనపల్లె, చెన్నూరు 1, 2, 3, గ్రామ సచివాలయాల పరిధిలోని క్రీడాకారులకు నిర్వహించే క్రికెట్ పోటీలను మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్‌లు ప్రారంభించి మాట్లాడారు. అదే విధంగా ఉప్పరపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉప్పరపల్లె, రామనపల్లి, శివాలపల్లి, గుర్రంపాడు, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు ఆటల పోటీని ప్రారంభించారు. ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంఈఓ 2 సునీత, సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



వేంపల్లెలో పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి



వేములలో పోటీలను ప్రారంభిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ, తదితరులు



సింహాద్రిపురంలో పోటీలను ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్, ఎంపీడీఓ



వీఎన్‌పల్లెలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి



చెన్నూరులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్



లింగాలలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రమాదేవి

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక సచివాలయల పరిధిలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూర్యనారాయణరెడ్డి, ఈవోపీఆర్డీ వీరభద్రుడు, ఉప్పలూరు గ్రామంలో మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణారెడ్డిలు పర్యవేక్షించారు. విద్యార్థుల్లో మానసిక, శారీరక శక్తులు అభివృద్ధి చెందడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాజబాబు, ఫిజికల్ డైరక్టర్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయడమే మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ఆశయమన్నారు. క్రీడల్లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్, పాఠశాల హెచ్ఎం రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని గ్రామాలలో క్రీడలను ప్రారంభించినట్లు ఎంపీడీఓ భాగ్యలక్ష్మీ తెలిపారు. చిలంకూరులో క్రీడలను జెడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య ప్రారంభించారు.

ఘనంగా కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవం



లింగాలలో ప్రత్యేక అలంకరణలో శ్రీకాశిరెడ్డి నాయన మూలవిరాట్



వీఎన్‌పల్లెలో భక్తులను అలరించిన కోలాటం

పులివెందుల రూరల్ : మున్సిపాలిటీ పరిధి ఉలిమెల్ల గ్రామ సమీపంలోని వెంకటస్వామి తోటలో నిర్మించిన కాశిరెడ్డినాయన ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికి తీర్థ ప్రసాదాలను అందించారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించారు. సాయంత్రం పట్టణంలోని పురవీధులలో కాశిరెడ్డి నాయన చిత్ర పటాలను ట్రాక్టర్‌లో ప్రత్యేక పల్లకి ఏర్పాటు చేసి గ్రామోత్సవం నిర్వహించారు.

లింగాలలో..

లింగాల : మండలంలో వెలసిన శ్రీకాశిరెడ్డి నాయన ఆలయాలలో మంగళవారం ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ అపర్ణాసిద్ధేశ్వర స్వామి ఆలయంలో కాశిరెడ్డి నాయన విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ఆరాధనోత్సవాన్ని ప్రారంభించారు. ఉదయం నుంచి తాళాల భజనలు, చెక్క భజనలు, కోలాటలు భక్తులను అలరించాయి. సాయంత్రం జ్యోతులను ఎత్తి అర్ధరాత్రి జ్యోతి ప్రజ్వలన గావించారు. శ్రీసాయి ఈవెంట్ నెల్లూరు వారిచే నిర్వహించిన ఆర్కెస్ట్రా భక్తులను ఆకట్టుకుంది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పట్ల, అక్కులగారిపల్లె, లోపట్నూతల గ్రామాల్లో కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని పాలగిరి క్రాస్ రోడ్డు వద్ద వెలసిన కాశిరెడ్డి నాయన ఆలయంలో 28వ ఆరాధన మహోత్సవం మంగళవారం వైభంగా జరిగింది. ఈ మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ఏర్పాటు చేసిన తాళాల భజన, కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అమ్మఒడి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ప్రతిభ బయోటెక్ అధినేత ఇసుకపల్లె రాజశేఖర్‌రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పూజలు నిర్వహించారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండల పరిధి అంకాలమ్మ గూడూరులో వెలసిన శ్రీకాశిరెడ్డి నాయన ఆలయంలో మంగళవారం ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బోనాల, పులివెందుల, అహోబిలేశ్వరం ప్రాంతాలకు చెందిన బోనాల గంగులయ్య, వెంకటరమణ, సి.శంకరల చెక్కభజన బృందం వారిచే చెక్కభజన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

‘ఆడుదాం.. ఆంధ్ర’ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజుల పాటు జరిగే ఆడుదాం... ఆంధ్ర క్రీడా పోటీల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను క్రీడల్లో పాల్గొని ఆడేలా ఆడుదాం.. ఆంధ్ర పోటీలను నిర్వహించడం హర్షణీయం అన్నారు. చిన్న పిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు అన్ని కేటగిరీల్లో క్రికెట్, బ్యాడ్మింటన్, ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్ ఈ వెంట్లలో పోటీలు నిర్వహిస్తారన్నారు. సచివాలయ పరిధిలో, అనంతరం మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలన్నారు. ఇటీవల జగనన్న సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి రూ.1500 విలువజేసే వైద్య పరీక్షలు ఉచితంగా చేశారన్నారు. అయితే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు అవసరం అని అనుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.12 కోట్ల ప్రైజ్ మనీతో ఈ పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. దాదాపు 35 లక్షల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడానికి ఎంట్రీ చేసుకున్నారని, అలాగే 88 లక్షల మంది వీక్షించడానికి తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఇంత ప్రాధాన్యత సంతరించుకున్న ఆడుదాం.. ఆంధ్ర పోటీల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, గఫార్, చెన్నకేశవరెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, భాస్కర్, నిఖిల్‌రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, దేవదానం, రాజారెడ్డి, క్రిష్టారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఖాజాహుసేన్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తూ రిటైర్డ్ అయిన ఆర్టీసీ కార్మికులకు జీవనభృతికింద రూ. 8 వేలు చెల్లించేలా కృషి చేయాలని ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యోగుల సంఘం రీజినల్ సెక్రటరీ ఎల్.రఘునాథరెడ్డి కోరారు. మంగళవారం ఆయన ఈ మేరకు మేయర్ సురేష్‌బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శివార్జున పేర్కొన్నారు. మంగళవారం కడప ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు దాచుకున్న పీఎఫ్ రుణాలు చెల్లించడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తోందన్నారు. ఇంకా పలు సమస్యలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

వీరపునాయునిపల్లె : కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 12 జతల ఎద్దులు పాల్గొన్నాయి. కడప జిల్లాకు చెందిన ఎద్దులే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా వచ్చాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. నంద్యాల జిల్లా ఎస్.కొత్తూరుకు చెందిన బీరం సుబ్రమణ్యేశ్వర్‌రెడ్డి ఎద్దులు మొదటి స్థానం, వైఎస్సార్ జిల్లా మాసనపల్లెకు చెందిన సాకం బ్రహ్మానందరెడ్డి ఎద్దులు రెండవ స్థానం, వైఎస్సార్ జిల్లా కీర్తిపల్లెకు చెందిన చిట్టిబోయిన భరత్‌కుమార్ యాదవ్ ఎద్దులు మూడవ స్థానం, వైయస్సార్ జిల్లా రంగసాయిపల్లెకు చెందిన మార్తల వెంకటసుబ్బారెడ్డి ఎద్దులు నాలుగవ స్థానం, వైఎస్సార్ జిల్లా సి.కొత్తపల్లెకు చెందిన మామిళ్ల సుబ్బారెడ్డి ఎద్దులు ఐదవ స్థానం, వైఎస్సార్ జిల్లా కేశాపురంకు చెందిన చాగంరెడ్డి శివగోవిందురెడ్డి ఎద్దులు ఆరవ స్థానం, అనంతపురం జిల్లా ఎర్రగుంట్లకు చెందిన నిమ్మకాయల భాస్కర్ ఎద్దులు ఏడవ స్థానం, వైఎస్సార్ జిల్లా బెస్తవారిపల్లెకు చెందిన గాండ్లపెంట జతిన్ విహాన్ ఎద్దులు ఎనిమిదవ స్థానం, వైఎస్సార్ కడపజిల్లా నల్లయ్యగారిపల్లెకు చెందిన బొజ్జనబోయిన సాయితేజ యాదవ్‌కు ఎద్దులు తొమ్మిదవ స్థానం, వైఎస్సార్ జిల్లా పెద్ద చీపాడుకు చెందిన తోగరచేటి వెంకటేశ్వర శర్మ ఎద్దులు పదవ స్థానం సాధించాయి. వీరికి ఆలయ దర్మకర్త కటికం లక్ష్మిరెడ్డి రూ. 50, 40, 30, 20, 10, 8, 6, 5, 3 వేల నగదును అందజేశారు.